






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 18 మే 2025


## ధరణి వల్ల రైతులు

# నిద్రలేని రాత్రులు గడిపారు

### పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



- భూ భారతి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం.
- పట్టాదారు పాసు పుస్తకంలో భూకమతాల మ్యాపుల ముద్రణ.
- రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం.
- రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార

మిగతా 8లో





# ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు

## ప్రజా ప్రతినిధుల అండతోనే నిర్మాణం

### -రెవిన్యూ మంత్రికి సామాజిక కార్యకర్త వినతి



సంగారెడ్డి మేజర్ న్యూస్.....సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు 33 వార్డులో ఉన్న సర్వే నెంబర్ 374 లో ప్రభుత్వానికి చెందిన దాదాపు 900 గజాల భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ ఆరోపించారు.ఈ మేరకు ఆయన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖపై ఉందని గుర్తు చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.శ్రీధర్ మహేంద్ర తెలిపారు, ఇంటి నిర్మాణం లేకపోయినా, సంబంధిత ప్రైవేట్ వ్యక్తులు అధికారులను తప్పుదారి పట్టిస్తూ ఇంటి నంబర్లు పొందారని, తర్వాత రాజకీయ అండతో 59 జీఓ కింద అక్రమంగా క్రమబద్ధీకరణ జరిపించుకున్నారని చెప్పారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.స్థానిక రెవిన్యూ మరియు మున్సిపల్ అధికారులు ఇప్పటికే కొంతమందికి జారీ చేసిన ఇంటి నంబర్లు, నిర్మాణ అనుమతులను రద్దు చేసినప్పటికీ, రాజకీయ అండతో నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించి విలువైన ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకురావాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారిని కోరారు.

## వృత్యంతర శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



మిగతా 5లో

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

- నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం
- ఆదివారం కూడా పరీక్ష,జంబ్లింగ్ పద్ధతిలో పరీక్ష.
- అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.
- ఒకరోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకొని ఉండాలి.



మిగతా 4లో

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని పెద్ద శంకరంపేట ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జూకల్ వీరోజు పల్లి పెద్ద శంకరంపేట చీలపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.. రైతుల నుండి వేగంగా ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.. వర్షాలు కురుస్తున్నందున తొందరగా రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి ఎలా చర్యలు తీసుకోవాలని అన్నారు.. ఆయన వెంట తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు..



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- వేచరేణి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- వేచరేణి గ్రామ శాఖ కమిటీ ఎన్నిక



చేర్యాల,మేజర్ న్యూస్ : సీపీఐ పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు.మండలంలోని వేచరేణి గ్రామంలో శనివారం నిర్వహించిన సిపిఐ గ్రామ శాఖ 3వ మహాసభ సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బింగి దుర్గయ్య ఎగురవేశారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు కర్రే ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందె అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ దేశవ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి కష్టజీవుల పక్షపాతి పార్టీగా నిలిచిందన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. వర్షాకాలం వస్తే వాగుల్లోంచి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో గ్రామస్తులు బావుల వద్దకు చేర్యాల పట్టణానికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడిన విషయం తెలిసిందేనని, వేచరేణి బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి 96 లక్షలు మంజూరైనప్పటికీ పనులు నత్తనడకన సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే సంబంధిత కాంట్రాక్టర్, ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టాల పట్లమహిలలకు అవగాహన




చేర్యాల ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల పట్ల , జరుగుతున్న సైబర్ నేరాల పై గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక రుక్మతలను అవగాహన కల్పిస్తూ హుస్నాబాద్ షీటీమ్ బృందం శనివారం రోజున అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దన్నారు.ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దన్నారు. జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలన్నారు.ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలని సూచించారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మరాదని, ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు.మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హు స్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,, చేర్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ పడిపూజ మహోత్సవం





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శనివారం మాజీ సర్పంచ్ అంబటి రామస్వామి గౌడ్, కుమారుడు కన్నె స్వామి శ్రీకాంత్ గౌడ్, స్వగృహంలో హనుమాన్ మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ పడిపూజ కార్యక్రమంలో నార్లపూర్, ఖాజీ పూర్,హైదరాబాద్, జక్కాపూర్,స్వాముల హాజరై అంజన్న భక్త సంకీర్తనలతో హనుమాన్ స్వాములు పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు అనంతరం హనుమాన్ స్వాములకు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నిరక్షరాస్యులను గుర్తించాలి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మహిళల్లోని నిరక్షరాస్యులను గుర్తించాలని మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. ఉల్లాస్ కార్యక్రమం పై ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలను అక్షరాస్యులుగా విద్యావంతులుగా చేయడమే లక్ష్యంగా ఉల్లాస కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయని వారిని గుర్తించి వారితో ఓపెన్ విద్యా విధానం ద్వారా చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చదువు రాని వారికి అక్షర జ్ఞానం కల్పించేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోని మహిళల్లో నిరక్షరాశులను చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించాలని వీఏఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోపాల్, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి శిబిరాలు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిబిరాలు శనివారంతో ముగిశాయి. చిత్రలేఖనం, కుట్లు అల్లికలు, నృత్యం, యోగ అంశాలపై నిర్వహించిన తరగతులలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, హెచ్ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఆర్ట్ టీచర్ వెంకట్, ఏం ఐ ఎస్ కోఆర్డినేటర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ కుమ్మరి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన పైలెట్ కుమ్మరి శ్రీనివాస్ ఇటీవల మరణించడం జరిగింది వారి కుటుంబానికి ఆర్థిక సహాయం తెలంగాణలోని వివిధ జిల్లాలు మరియు మెదక్ జిల్లా నుండి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం సుమారు లక్ష యాభై ఏడు వేల రూపాయలను 157000/- వారి కుటుంబానికి శనివారం నాడు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈఏంటి లు శ్రీనివాస్ గౌడ్, జాకబ్ , ,దుర్గ ప్రసాద్, నవీన్ ,చాంద్ పాషా,ప్రవీణ్ యాదవ్ వెంకటేష్ రాజు శ్రీహరి, మాన్య నర్సింలు ,, రాజు, నరేష్, రమ , నాగరాజులు పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే ఉన్నటువంటి ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ పథక%శీ% నేటి నుండి ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు కూడా అందజేయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అందరు విద్యార్థులు లబ్ది పొందేలా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రోత్సహి%శీ%చాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న ప్రింట్ కాపీ నీ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.పూర్తి వివరాలకు 7032297733 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# పల్లకి సేవలో హనుమాన్ స్వాములు

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శుక్రవారం రోజున రాత్రి హనుమాన్ స్వాములు శ్రీ సీతారామచంద్రస్వామి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ హనుమాన్ స్వాములు భజనలు ,శ్రీరామ నామ సంకీర్తనలు పాడుతూ భక్తి పారవశ్యంలో కన్నుల పండుగ గా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా హనుమాన్ మాల ధరించి స్వామి సేవలో పాల్గొనడం జరుగుతుందన్నారు. దైవ కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.దైవకార్యాలతో మనశ్శాంతి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు భగవన్నామస్మరణ అలవాటు చేసుకోవాలని సూచించారు.భగవంతుని నామస్మరణతో సర్వం శుభం కలుగుతుందన్నారు. రోమరోమం రామ రామ అని జపించిన హనుమంతుని మాల ధారణ ఎంతో



పవిత్రమైనది అన్నారు.హనుమంతుని మాల ధారణతో ఎలాంటి దుష్టశక్తులు దరిచేరవని తెలిపారు.

# ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గందరగోళం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో గందరగోళం ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వల్ల వెనక్కి తిరిగిన వెళ్లిన ఉపాధి హామీ కూలీలు వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ గ్రామంలో సుమారు 150 మంది కూలీలు ప్రతిరోజు పనిచేయడం జరుగుతుంది ఉదయం 7 గంటలకు వెళ్లి 11 గంటల వరకు పనిచేసుకొని హాజరు కోసం వేచి ఉండాలి హాజరు తీసుకోమని అడగ్గా ఇంకా





టైం కాలేదని కాలక్షేపం చేస్తుంది కూలీలను పని దగ్గర్నే ఉంచడం జరుగుతుంది కూలీలుకు ఉదయం నుంచి పని దగ్గర కనీసం మంచినీళ్లు గ్లూకోస్ పౌడర్ లేవు కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీలు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు పనిచేసిన పనికి తగిన వేతనం రావడంలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు

# అంబేద్కర్ చూపిన మార్గంలోనే నడవాలి

## : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



ములుగు మేజర్ న్యూస్ : ప్రపంచ మేధావి అయినటువంటి భారత రాజ్యాంగ రచించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు ప్రజాయుద్ధ నౌక గద్దర్ మామిడాల గ్రామంలో విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ గుమ్మడివి వెన్నెల గద్దర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం బహుజన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసి భారత రాజ్యాంగాన్ని అందించినటువంటి గొప్ప మేధావి ప్రపంచ దేశాలే గుర్తిస్తున్నాయి ,కానీ భారతదేశంలో ఎందుకు బహుజనులను చిన్న చూపు చూస్తున్నారని కేవలం అంబేద్కర్ అంటే ఒకే సామాజిక వర్గానికి పరిమితం కాకుండా అంబేద్కర్ అంటే అందరివాడు అని ఆయన కలలు కన్న సమ సమాజ స్థాపన కోసం కృషి దళిత బహుజనులు చదువుతోనే సాధ్యమవుతుందని అంటరానితనాన్ని రూపుమాపాలని ఇప్పటికి కూడా సమాజంలో మనిషిని మనిషిగా చూడడం లేదని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగాన్ని ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్న రాజ్యాంగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరిచి పాట,ఆట, మాట పోరాటాల పటిమతో దళిత బహుజనులను ఏకం చేసినటువంటి గద్దర్ గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన లెజెండ్ గా మిగిలారు ఈ కార్యక్రమంలో పి శంకర్, పోచబోయిన శ్రీహరి, యాదవ్,చిప్పల యాదగిరి, తుమ్మ శ్రీనివాస్,బండారు దేవేందర్ ,కొడకండ్ల నర్సింలు, నీరుడి స్వామి,కృపానందం, మంద పాండు,ఏఎంసీ చైర్మన్ వంటిమామిడి మోహన్, కాంగ్రెస్ నాయకులు తంబలి శ్రీనివాసు,ఎడ్ల



పోచయ్య, కే భూపాల్ రెడ్డి బిఆర్ఎస్,ఎన్ సత్తయ్య పొట్ట అశోక్ కుమార్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎడ్ల సత్యం,జీడి కంటి స్వామి, పరమేష్,ఆనంద్ నందం,గణేష్ మల్లేశం,కృష్ణ,కరుణాకర్, శివకుమార్ , బాబు అంబేద్కర్ వారసులు,తదితరులు పాల్గొన్నారు.

# మక్త లక్ష్మాపూర్ లో నేటి నుండి మాణిక్ ప్రభు మహారాజ్ జాతర ఉత్సవాలు

## – ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు ఉత్సవాల నిర్వహణ



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామంలో మాణిక్య ప్రభు మహారాజ్ జాతర ఉత్సవాలు ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మాణిక్ ప్రభు మహారాజ్ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.. మాణిక్ ప్రభు జాతర ఉత్సవాల్లో భాగంగా ఈనెల 18వ తేదీన స్వామివారికి అభిషేకం సాయంత్రం బోనాలు ... 19వ తేదీన సాయంత్రం బండ్లు తిరుగుట. 20వ తేదీన కుస్తీ పోటీలు.. 21న మాణిక్య ప్రభు పల్లకి సేవ ఊరేగింపు.. 22వ తేదీన పాశుపండ్లు తిరగడంతో పాటు జాతర ఉత్సవాలలో రాత్రి సమయంలో రేణుక ఎల్లమ్మ ఆట ఆడడం జరుగుతుందని వివరించారు.. అధిక సంఖ్యలో భక్తులు మహిళలు ప్రజలు ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గ్రామ పెద్దలు కోరారు..

# భూ భారతీ తో భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

## – తాసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న భూభారతి చట్టం ద్వారా రైతులు సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలు ఆధారంగా పరిష్కరించుకోవాలని మండల తహసిల్దార్ అశోక్ మండలంలోని మల్లేపల్లి లో ఏర్పాటు చేసిన సదస్సులో వారన్నారు. ఈ సదస్సులు ఈ నెల 19 వరకు కొనసాగుతాయి అన్నారు రైతులు వ్యక్తిగత పనుల వల్ల సదస్సులో దరఖాస్తు ఇవ్వలేకపోతే తహసిల్దార్ కార్యాలయం నందు దరఖాస్తు సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు. పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి. రామారావు దేశ్పాండే. శివారెడ్డి. జగదీష్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# సరస్వతీ నదిలో సంగారెడ్డి భక్తుల పుష్కర స్నానం

## – బద్రీనాథ్ సమీపంలో పవిత్ర స్నానంతో ఆనంద భరితులైన భక్తులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని బద్రీనాథ్ క్షేత్రానికి సమీపంలో ప్రవహించే పవిత్ర సరస్వతీ నదిలో సంగారెడ్డికి చెందిన భక్తులు శనివారం పుష్కర స్నానాన్ని ఆచరించారు. ఈ స్నాన యాత్రను శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి భక్తులకు పుష్కర స్నానం ప్రాముఖ్యతను వివరించారు. పుష్కరాలు ఏకాదశ సంవత్సరానికి ఒకసారి వస్తాయని, వాటి సమయంలో నదుల్లో స్నానించడం వల్ల పుణ్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే సరస్వతీ నది దివ్యమైన ఆధ్యాత్మిక శక్తులను కలిగి ఉందని వివరించారు.ఈ యాత్రలో 250 మంది భక్తులు పాల్గొని నది తీరంలో పుష్కర స్నానం చేశారు. శ్లోకాల ముధురధ్వనులతో, నాదస్వరాల మధ్య, హరిదాసుల కీర్తనలతో ఆ ప్రాంతం భక్తిశ్రద్ధలతో మార్మోగిపోయింది. పుణ్యస్నానానంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు ఎంతో ఆహ్లాదకరంగా, సజావుగా సాగాయని పాల్గొన్న భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ పుణ్యఘట్టాన్ని చిరస్మరణీయంగా మార్చిన జ్యోతిర్వాస్తు విద్యాపీఠానికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మొబైల్ ఫోను బాధితురాలికి అప్పగింత

## : ఇంచార్జ్ ఎస్ఐ సృజన

రామాయంపేట మెజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన ఎక్కల సుజాత తన మొబైల్ ఫోన్ ను నెల రోజుల క్రితం పోగొట్టుకోవడం జరిగింది. బాధితురాలు వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా




సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి శనివారం బాధితురాలి యొక్క ఫోన్ అందించడం జరిగిందని ఇన్చార్జ్ ఎస్ఐ సృజన పేర్కొన్నారు.ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే సీఈఐఆర్ సైట్ లో అప్లై చేసుకోవాలన్నారు. తద్వారా పోయిన ఫోనులో తిరిగి పొందవచ్చన్నారు.

# సబ్ సెంటర్లకు బిపి మందులను వెంటనే సప్లై చేయాలి

## : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి




మద్దూరు/మేజర్ న్యూస్ : గ్రామాలలో సబ్ సెంటర్ లకు బీపీ మందులతో పాటు వివిధ రకాల మందులను వెంటనే సప్లై చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అన్నారు. శనివారం మద్దూరు లద్నూర్ గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో టెల్మా, ఆమ్లా, బిపి, డిపిటి ఇతరత్రా మందులు గత కొన్ని నెలలుగా గ్రామాలలోని సబ్ సెంటర్ లకు సప్లై చేయకపోవడంతో బీపీ మాత్రలు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మందులు అందుబాటులో లేక ప్రజలు పక్షవాతానికి గురవుతున్నారు అన్నారు. సబ్ సెంటర్ లను పట్టించుకోకుండా వైద్యులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సబ్ సెంటర్లను సందర్శించి ప్రజలకు కావాల్సిన మందులను అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పిట్టల నరేష్, ఇట్ట మైన పరమేష్, అల్దా కిష్టయ్య, శివశంకర్, పుల్లూరి సురేష్, తాటిబాబు, బోయిని నరసింహులు, మిట్టపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రభుత్వ పాఠశాలలో దొరుకుతుంది

## – సదాశివపేట మండల విద్యాధికారి ఎన్.శంకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ తో కలిసి మాలాపహాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికి వెళ్లి తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. 5వ తరగతి చదివిన 8మంది విద్యార్థులను ఆత్మకూర్ ఉన్నత పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలిపి పాఠశాలలో అందుబాటులో గల కంప్యూటర్ విద్య, ఉచిత పాఠ్య మరియు నోటు పుస్తకాలు, ఉచిత రెండు జతల యూనిఫాం లు, ఆర్ఓటివాటర్ ఫిల్టర్ ద్వారా మంచినీళ్లు, మంచి అనుభవం కలిగిన టీచర్స్ ఉన్నారని, నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ బడులోనే చేర్పించాలని తెలుపగా విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు వారి తల్లిదండ్రులు సమ్మతి తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ హై స్కూల్ ఉపాధ్యాయులు తాజుద్దీన్, సందీప్ కుమార్, శ్రీనివాస్ రావు, నరేందర్ రాజు, గోపాల్ , మాలాపహాడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విజయరావు, పిటిఐ శంకర్, హజారుద్దీన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రం తో పాటు గాగిలాపూర్ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మద్దూర్ తహసిల్దార్ ఎజీ రహీం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. ఒంగోలు వసతులపై అరా తీసినట్టు తెలిపారు. కాంట వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జూనియర్ అసిస్టెంట్ పిల్లి వెంకటేశం, సెంటర్ నిర్వాహకులు, రైతుల తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గులోడు తో ఉన్న గూడ్స్ రైలు లో ఆకస్మాత్ గా పొగలు

## -మిర్జాపల్లి రైల్వే స్టేషన్ లో సంఘటన -అప్రమత్తమైన రైల్వే అధికారులు -పొగలను ఆర్పివేసిన అగ్నిమాపక సిబ్బంది



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : రామగుండం నుండి రాయచూరు బొగ్గులోడుతో వెళ్తున్న గూడ్స్ రైలు లో ఆకస్మాత్తుగా పొగలు రావడంతో గూడ్స్ రైలు నిలిపివేసిన సంఘటన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి రైల్వే స్టేషన్లో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది, పొగలు వస్తున్న సమాచారం తెలుసుకున్న లోకో పైలట్ నునావత్ కుమార్, అసిస్టెంట్ పైలెట్ ఆంజనేయులు, ట్రైన్ మేనేజర్ శ్రీకాంత్, గూడ్స్ రైలు ను మిర్జాపల్లి లో నిలిపివేశారు, స్థానిక స్టేషన్ సూపరెండెంట్ ప్రసన్నకుమార్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మిర్జాపల్లి రైల్వే స్టేషన్లో సంఘటన స్థలానికి చేరుకొని పొగలను ఆర్పివేశారు, గూడ్స్ రైలు రైల్వే విద్యుత్ వైర్ల కింద ఉండడంతో కరెంటు ఎల్సి తీసుకొని పొగను ఆర్పేసేందుకు సుమారు గంటపాటు శ్రమించవలిసి వచ్చింది, సాయంత్రం లీడింగ్ ఫైర్ మెన్ నరేష్ మాట్లాడుతూ బొగ్గులోడుతో వెళ్తున్న గూడ్స్ రైల్లో పొగలు వస్తున్నాయి అని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని సుమారు గంట పాటు శ్రమించి పొగలను చల్లారపడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నరేష్, లింగం, బాల్రాజ్, నరేందర్, పాయింట్స్ మెన్ బహుగున తదితరులు పాల్గొన్నారు.



# వృత్యంతర శిక్షణ శిబిరాన్ని

## సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం చేపట్టిన ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాలల టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం సందర్శించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, నిర్వహించబడుతున్న గణితము , ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని ,ఉద్దేశించి ఆయన



మాట్లాడుతూ, టీచర్లు బలోపేతం అయితే పిల్లలు బలోపేతం అవుతారన్నారు. ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పటిష్టం అవుతుందని సూచించారు. శిక్షణలో భాగంగా కంటెంట్, ఐసిటి , మెథడాలజీకి సంబంధించిన ఇచ్చినటువంటి అంశాలను , చక్కగా తెలుసుకొని, వాటిని పాఠశాలల్లో అమలు చేయవలసిందిగా సూచించారు. పిల్లలు విస్తృతంగా చదివేల ప్రోత్సహించి వీలైనంత మటుకు, గ్రామరు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలపై దృష్టి పెట్టి, పిల్లవాడు స్వీయ పాఠకుడు అయ్యేలా శిక్షణ ఇవ్వాలని ఆంగ్ల ఉపాధ్యాయులను కోరారు. గణిత ఉపాధ్యాయులు లాజికల్ మాథెమాటిక్స్ పై దృష్టి, పెట్టి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు మరింత నైపుణ్యవంతులుగా తయారు చేసేలా, శిక్షణ పొందుతూ, చక్కని ప్రణాళికతో బోధిస్తూ, శిక్షణానంతరం వాళ్ళల్లో వచ్చిన మార్పుని, మరియు ఎలాంటి ప్రాక్టీసెస్ చేస్తున్నారు అన్న అంశాన్ని ,ఇంపాక్ట్ స్టడీ లాగ నిర్వహించి రాబోయే కాలంలో మరింత నైపుణ్యవంతమైనటువంటి శిక్షణను తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్ వైండింగ్ చోరీ



కోహెడ మేజర్ న్యూస్ :మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో గోవిందు రాజుసాగర్ బావి దగ్గర ఏర్పాటు చేసిన ఎస్ ఎస్-27, 25 కే.వి డి టి ఆర్ ను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ కోర్ వైర్ వైండింగ్ దొంగిలించారుస్థానిక రైతుల సమాచారం మేరకు విద్యుత్ జేఎల్ఎం లైన్మెన్ శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించి చూడగా ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్ వైండింగ్ దొంగిలించినట్లు గుర్తించి మండల ఏఈ రవీందర్ కు సమాచారం అందించారు. దీంతో మండల ఏఈ జరిగిన సంఘటనపై కోహెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఏఈ రవీందర్ తెలిపారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
## - జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**- నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం - ఆదివారం కూడా పరీక్ష.జంబ్లింగ్ పద్ధతిలో పరీక్ష.**

**- అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. - ఒకరోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకొని ఉండాలి.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... ఈ నెల 22 తేదీ నుండి 28 వరకు జరగనున్న ఇంటర్. సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరెట్ లోని మినీ సమావేశ మందిరం లో ఇంటర్ మీడియట్ అధికారులు ,పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ , వైద్య శాఖ,పోస్టల్ శాఖ,ఇతర సంబందిత శాఖల అధికారులతో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

మండలాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 28 పరీక్షా కెంద్రా లు యెర్పాటు





చేసినట్లు తెలిపారు. పరీక్ష కెంద్రా లలో పరీక్ష నిర్వహణ కు తగిన యెర్పాట్లు చేయాలని ఆదేశించారు పరీక్షలో జంబ్లింగ్ సిస్టం ఉండడంవల్ల పరీక్ష కేంద్రాలను విద్యార్థులు ముందే తెలుసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రానికి అరగంట ముందే రావాలన్నారు.ఒకరోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకొని ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఆదివారం కూడా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలి అన్నారు పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల మొబైల్ ఫోన్లో భద్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఇంటర్మీడియట్ అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులతో నూ, సంబంధిత జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.ఇన్విజిలేటర్ లకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదన్నారు. చీఫ్ సూపరిడెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ వినియోగించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాలలో మహిళా విద్యార్థులను తనిఖీ చేయడానికి ప్రత్యేక ఎంట్రీ ఏర్పాటు చేయాలన్నారు.సిసి కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించాలన్నారు.అన్ని పరీక్షా కేంద్రాలకు,విద్యుత్, సానిటేషన్ ఇతర మౌలిక వస్తువులు కల్పించాలన్నారు.

పరీక్షా కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు జరిగేలా ఇంటర్మీడియట్ విద్యాధికారులు, ఆయా మండల తహసిల్దారు లు ఇతర సంబండిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదుర్కాకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఇ ఒ గోవింద రావు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొనడం సంతోషంగా ఉంది
## - సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వేంకటాచల దివ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొనడం జరిగింది. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు...అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఈ సందర్బంగా పేర్కొన్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, చింతా గోపాల్, కోడూరు ఆంజయ్య, నాగేష్, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# కొల్చారం పోస్ట్ ఆఫీస్ లో అన్ని అకౌంట్లో గోల్మాల

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం గ్రామంలో గత కొన్ని రోజులుగా కొల్చారం పోస్ట్ ఆఫీస్ లో గల అన్ని అకౌంట్ లో డబ్బులుగోల్మాల్ చేస్తున్న సిబ్బంది ఈ బ్రాంచ్ లో విధులు నిర్వహించిన లంబాడి రవి బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి పోస్ట్ ఆఫీస్ ఖాతాలో ఇబ్బందులు నెలకొన్నాయి కొన్ని రోజుల క్రితం లంబాడి రవి ఆరోగ్యం రిత్య ఆత్మహత్య పాల్పడ్డాడు ఇదే బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న కొత్త శేఖర్ అదే తరహాలో గోల్మాల్ కు పాల్పడుతున్నాడని కొల్చారం గ్రామస్తులు పై అధికారులకు తెలియజేశారు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కొల్చారం పోస్ట్ ఆఫీస్ లో ఉన్నటువంటి అకౌంట్లో వెరిఫికేషన్ నిర్వహించారు కానీ కొంతమంది అకౌంట్లో నుంచి డబ్బులు మాయమైనట్లు ఒక్కో అకౌంట్లో లక్షలు నుంచి 5 లక్షల వరకు డబ్బులు మాయం అయ్యాయని ఆందోళనలకు దిగారు శుక్రవారం స్థానిక కొల్చారం పోలీస్ స్టేషన్లో కొత్త శేఖర్ పై ఫిర్యాదు చేసి తమకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు శనివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణ లో కొల్చారం పోస్ట్ ఆఫీస్ లో గల ఖాతాదారులు తమ అకౌంట్లో కూడా డబ్బులు మాయమైనట్లు తెలిపారు తమ అకౌంట్



నెంబర్ ఆధార్ పరిశీలించాలని పంచాయతీ సిబ్బందికి తెలియజేసి తమకు సరైన న్యాయం జరిగే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు ఎం ఎస్ ఎస్ సి సుకన్య సమృద్ధి యోజన ఖాతాదారులు కూడా డబ్బులు మాయమైనట్లు తెలిపారు ప్రతినెల తమ ఖాతాలో డబ్బులు పోస్ట్ ఆఫీస్ లో జమ చేసిన వివరాలు వారి ఖాతాలో లేకపోవడంతో ఒక్కసారిగా అవాక్కు అయ్యారు కొల్చారం పోస్ట్ ఆఫీస్ సిబ్బందిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.


# ప్రతి కాలనీకి నిత్య తాగునీరు
## - నీటి కొరతకు చెక్
## - నీటితో పునాది ఆరోగ్యంగా సమాజం
## : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీలకు సైతం నిత్యం రక్షిత మంచి నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసుల కోసం 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న పైప్లైన్ పనులను శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గంలో కాలనీలు వెలుస్తున్న సందర్భంగా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని లక్ష్యంతో నూతన రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని- ఆయన తెలిపారు, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కాలనీలు ఏర్పాటవుతున్నాయని వాటిలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, ప్రధాన కార్యదర్శి మాణిక్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి భారం.కన్న పేగును విడిచిపెట్టి పోయిన వైనం
## సంగారెడ్డి నుండి ప్రత్యేక కథనం



సంగారెడ్డి మేజర్ న్యూస్.....సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో శనివారం ఉదయం కేకలతో మోగిన ఓ చిన్న శబ్దం, అక్కడి సిబ్బందిని ఆందోళనకు గురి చేసింది. 20 రోజుల ఆడ శిశువును గుర్తించారు. ఆ శిశువును అక్కడే వదిలి వెళ్లిన గుర్తు తెలియని వారు ఎవరనే విషయం ఇప్పటివరకు గుర్తించలేకపోయారు.ఈ విషాదకర సంఘటనపై స్పందించిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, “శిశువు పూర్తిగా ఆరోగ్యంగా ఉంది. తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించి శిశు గృహానికి తరలించాం. తల్లిదండ్రులు ఎవరైనా భావోద్వేగంలో ఇలాచేసి ఉంటే, వెంటనే ముందుకు రావాలి. శిశువు భద్రంగా ఉంటుంది,” అని తెలిపారు. ఈ ఘటన మానవ హృదయాన్ని కలచివేస్తోంది. తల్లి కడుపున పుట్టిన చిన్న ప్రాణాన్ని, ఆమె భవిష్యత్తును ఎందుకు ఎవరు ఇలా నిర్లక్ష్యం చేశారు? ఇదే సమాజం అల్లుకున్న విలువల పునాదులపై ప్రశ్నలు కలుగజేస్తోంది. పాలకులు, న్యాయ వ్యవస్థ, మరియు ప్రజలందరినీ ఈ దారుణ సంఘటన ఒకసారి ఆలోచనలో ముంచాలి. శిశువుల భద్రత కోసం మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక చిన్న ప్రాణం మళ్ళీ సురక్షిత జీవితాన్ని పొందాలన్న ఆశతో, సమాజం బాధ్యతగా ముందుకు రావాలి.ఈ శిశువు భవిష్యత్తు వెలుగులు నిండినదిగా ఉండాలన్నదే మనందరి ఆకాంక్ష. మన మానవత్వం ఆమెకు అండగా నిలవాలి.

## రాయికోడ్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన మానయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ నూతన ఎంఈఓ గా మానయ్య బాధ్యతలు స్వీకరణ మండల కేంద్రమైన రాయికోడ్ లోని మండల విద్యాశాఖ అధికారిగా ఎంఈఓ గా టి మానయ్య బాధ్యతలు శనివారం నాడు స్వీకరించారు మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు టి మానయ్య మండలంలోని జెడ్ పి పి హెచ్ ఎస్ సింగీతం పాఠశాలలో జి హెచ్ ఎం ఉంటూ తాత్కాలికంగా పి ఏ సి ఏర్పాట్లు భాగంగా ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టారు

# శ్రీ తిరుమల స్వామి ఆలయంలో అభిషేక కార్యక్రమాలు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ తిరుమల స్వామి ఆలయంలో వైశాఖ మాసాన్ని పురస్కరించుకొని ఆలయ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమం చేపట్టారు. ఆలయంలో ప్రతి శనివారం వారం స్వామివారికి ధూప దీప నైవేద్యాలు అభిషేక కార్యక్రమాలతో పాటు సత్యనారాయణ స్వామి పూజలు చేపడుతామని స్వామివారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్,దంపతులు తదితరులు ఉన్నారు.



# కొనుగోలు వేగవంతం చేయాలి : రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి



రామాయంపేట మేజర్ న్యూస్ : అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు వేగవంతం చేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్, నంద గోకుల్, చల్మెడ గ్రామాల్లో సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలన్నారు. టార్పోలిన్లు అందుబాటులో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు బురాని మంగ, బురాని వాణి, రైతులు అదే స్వామి, ఊడేపు రాజయ్య, కూడవెల్లి చంద్రం తదితరులు ఉన్నారు.

# తూకంలో మోసం... అధికారుల నిర్లక్ష్యం పై మండిపడ్డ రైతులు

## : జిన్నారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారుల తనిఖీ

జిన్నారం మేజర్ న్యూస్ .....సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఒక్కసారిగా కదలిక మొదలైంది. తూనికల కొలత శాఖ అధికారి ఆకస్మికంగా కేంద్రాన్ని తనిఖీ చేయటానికి రావడంతో అధికారుల అభద్రత భావం ఒక్కసారిగా పెరిగింది.అధికారిని చూసిన రైతులు తమ కోపాన్ని చీల్చిపారేశారు. గత నాలుగు రోజులుగా తూకాల్లో మోసం జరుగుతోందని, కొనుగోలు కేంద్ర సిబ్బంది తగిన విధంగా స్పందించకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “తూకం సరిగ్గా వేయడం లేదు, మా కష్టంతో పండిన ధాన్యాన్ని తక్కువ బరువుగా చూపుతున్నారు,” అంటూ రైతులు అధికారిని వరుస ప్రశ్నలతో నిలదీశారు.కాంటాల వద్ద తూకాలు సరిగ్గా లేవని, పనితీరు చాలా అలసత్వంగా ఉందని పేర్కొంటూ రైతులు తమ సమస్యలను అధికారికి వివరించారు. దీనిపై స్పందించిన తూనికల కొలత శాఖ అధికారి, “మేము చర్యలు తీసుకుంటే మీకే ఇబ్బందులు వస్తాయనే విమర్శలు వస్తున్నాయి. అయినప్పటికీ నిజం తెలుసుకోవడం మా బాధ్యత,” అని పేర్కొన్నారు.తర్వాత అధికారులు ధాన్యం తూకం ప్రక్రియను పరిశీలించారు. పాత తూకపద్ధతులను పరిశీలించి అక్కడి సిబ్బంది వ్యవహార



శైలిపై ప్రశ్నలు సంధించారు. కొందరు రైతులు నేరుగా సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ %-% “వారు చేతివాటం చూపిస్తున్నారు. తక్కువ తూకం వేస్తున్నారు,” అంటూ మండిపడ్డారు.సమస్యలపై సమగ్ర నివేదికను సమర్పించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, రైతుల్లో ఇప్పటికీ గుబులు మిగిలింది. “పరిస్థితి మారకపోతే పోరాటం తప్పదు,” అని కొందరు స్పష్టం చేశారు.

# గాగిల్లాపూర్ లో వైభవంగా హనుమాన్ యజ్ఞం

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలో ని గాగిలాపూర్ గ్రామ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దీక్ష మాలదారుల ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ మహా యజ్ఞాన్ని వైభవంగా శాస్త్రోపకంగా నిర్వహించారు. అర్చకులు తాటికొండ ఆగాచారి అజయ్ల ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఆంజనేయస్వామికి అభిషేకం గణపతి పూజ నవగ్రహాల పూజ తో పాటు హనుమాన్ హెూమం పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపించారు. అదేవిధంగా హనుమాన్ దీక్షపరులు సామూహిక సత్యనారాయణ వ్రత మహెూత్సవాన్ని నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ భజన కార్యక్రమం తదితర కార్యక్రమాలు జరిపించారు.



## పిడుగు పడి ఇద్దరు విద్యార్థులు మృతి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పడాలపల్లి గ్రామంలో మూడు గంటల ప్రాంతంలో అకాల వర్షం పడటం వలన క్రికెట్ ఆడుతున్న చిన్నారులు వర్షంలో తడవకుండా ఉండటానికి చెట్టు కింద ఉండడంతో వర్షం వలన ప్రకృతి వైపరీత్యము వలన ప్రమాదవశాత్తు పిడుగులు పడడంతో యశ్వంత్ మరియు ప్రసాద్ అనే చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు ఇంకొక చిన్నారి తీవ్రంగా గాయపడటంతో ఆర్.ఎం ఆస్పత్రికి తరలించడం జరిగింది. చిన్నారులు మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్క కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు



ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు వెంటనే ప్రభుత్వం స్పందించి మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియ ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు చనిపోయిన చిన్నారులు కుటుంబాలు పేద కుటుంబాలని రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలని తెలిపారు వెంటనే కలెక్టర్ గారు ఆర్డీవో గారు స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో పర్యటించి మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను కోరారు వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ కౌన్సిలర్లు దుర్గారెడ్డి చంద్రారెడ్డి ప్రభాకర్ రెడ్డి వీరేష్ ఆంజనేయులు మహేష్, గ్రామస్తుల తదితరులు ఉన్నారు

## ఆలయానికి విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గౌడ సంఘ సభ్యులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ను కోరగా వెంటనే స్పందించి ఆలయానికి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెల్లా లక్ష్మణగౌడ్,దుబ్బ రాజా గౌడ్, అంజా గౌడ్, అశోక్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు బెస్ట్ అవైలేబుల్ పథకం కింద ఆసక్తి కలిగిన పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకునే విద్యా సంస్థ బోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి ఉండాలీ,గత ఐదు సంవత్సరాలుగా పదవతరగతి ఫలితాలు 90% మంది విద్యార్థులు ఉతీర్ణతై ఉండాలి,50% విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉతీర్ణ సాధించాలి,నాణ్యమైన విద్యా మరియు బోధనేతర అంశాలను నేర్పించే పాఠశాలలు ఈ పథకానికి అర్హులని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కలిగి ఉండాలన్నారు.రెసిడెన్షియల్ సౌకర్యం ఉన్నట్లయితే వారికి రెసిడెన్షియల్ విద్యార్థులను కేటాయించి ప్రతి విద్యార్థికి విద్యా బోధన,వసతి భోజన ఏర్పాటు నిమిత్తం,పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ,యూనిఫామ్ నిమిత్తం 42000 వేలు చెల్లించబడతాయని అన్నారు.హాస్టల్ వసతి లేని పాఠశాలలకు విద్యా బోధన ,బోధన సామగ్రితో పాటు యూనిఫామ్ నిమిత్తం 32000 వేలు చెల్లించబడతాయని అన్నారు.అన్ని వసతులు కలిగిన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 31 లోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందించాలని అన్నారు.పూర్తి వివరాలకు 7032297733 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## జాలపల్లిలో బాల వికాస ప్రతినిధులకు సన్మానం




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు ఐదేళ్లుగా శుద్ధమైన నీటిని అందించిన బాలవికాస ప్రతినిధులను గ్రామ కమిటీ సభ్యులను గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఐదు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు శుద్ధమైన నీటిని అందించి నందుకు బాలవికాస సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇన్ని రోజులు గా బాలవికాస కమిటీ నిర్వహణలో గ్రామస్తులు సంతృప్తిగా ఉన్నందున తిరిగి అదే కమిటీకి నిర్వహణ బాధ్యతలు అప్పగించడం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ బాలవికాస ప్రతినిధులు కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ప్లాట్లలో చెత్త వేస్తే రూ 25 వేల జరిమానా

## డాక్టర్ కె.మంజుల,మల్కాజిగిరి సర్కిల్ ఉప వైద్యాధికారిణి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓపెన్ ప్లాట్లలో చెత్త వేస్తే అట్టి వారిని గుర్తించి రూ 25 వేల వరకు జరిమానా విధిస్తామని జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఉప వైద్యాధికారిణి డాక్టర్ కె మంజుల తెలిపారు.శనివారం 137 వినాయక నగర్ డివిజన్ ఆకుల నారాయణ కాలనీలొ బహిరంగ చెత్త వేసే ప్రాంతంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ... ఆకుల నారాయణ కాలనీ కమ్యూ నిటీ హాల్ వద్ద రాత్రి సమయంలో కాలనీ కూడలిలో వివిధ పనులకై జీవనాధారం కోసం ఇతర ప్రాంతాలు బీహార్ ఒరిస్సా తదితర ప్రాంతాల వారు రాత్రి సమయంలో తమ ఇంటిలోని చెత్తను వివిధ ప్రాంతాలలో వేసి అపరిశుభ్రం గా తయారు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందా యని తెలిపారు. అట్టి వారిని గుర్తించుటకై మైకుతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించి,మారక పోతే వారికి రూ.1000/- వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామని ఆమె హెచ్చరించారు. పట్టణంలో చెత్త వేయు ప్రాంతాలను సీసీ కెమెరా, విత్ మైకుల ద్వారా వినూత్న కార్యక్ర మం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పి స్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని, చాలా వరకూ బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయుట మానేశా రన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్త ను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు ఇవ్వాలని కోరా రు. అదే విధంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసో సియేషన్ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన



అవసరం ఎంతైనా ఉన్నదని అందుకు మల్కాజిగిరి రెసిడెన్షియ ల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ముందుకు రావాలని కోరారు. ఆకుల నారాయణ కాల నీలో సీసీ కెమెరా, విత్ మైక్ ఏర్పాటు చేయ టానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, ఎంతో కృషి చేసిన శానిటరీ సూపర్వైజర్ చింత శ్రీనివాస్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల నారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, వెంకట నారా యణ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ ట్రెజరర్ హను మంతు జాయింట్ సెక్రటరీ నరేందర్, స్థానిక జిహెచ్ఎంసి సూపర్వైజర్స్ సంగీత తదితరు లు పాల్గొన్నారు.

# థైరాయిడ్ వాపుతో.. రక్తనాళాలకు తీవ్ర ఒత్తిడి

## సంక్లిష్ట శస్త్రచికిత్సతో నయం చేసిన కిమ్స్ వైద్యులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గొంతు దగ్గర ఉండే థైరాయిడ్ వాపు వల్ల గుండెను , ఊపిరితిత్తులను, ప్రధాన రక్తనాళాలను కూడా తీవ్ర ఒత్తిడికి గురి చేస్తుండడంతో ఇబ్బంది పడుతూ ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న 35 ఏళ్ల మహిళకు కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి నయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ,ఆస్పత్రికి చెందిన థొరాసిక్ సర్జన్ డాక్టర్ సి. రోహన్ రెడ్డి తెలిపారు.“35 ఏళ్ల వయసున్న ఆ మహిళ ఊపిరి అందక ఇబ్బంది పడుతూ ముందుగా వేరే ఆస్పత్రులకు వెళ్లారు.అక్కడ పరీక్షలు చేసినప్పుడు ఎదలో కుడివైపు పైభాగంలో ఒక భారీ కణితిలా కనిపించింది. బయాప్సీ పరీక్షలో భారీ థైరాయిడ్ కణంలా అనిపించడంతో ఆమెను కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి పంపించారు. ఇక్కడ మరిన్ని పరీక్షలు చేయగా, ఆమెకు చాలాకాలం నుంచి థైరాయిడ్ వాపు సమస్య ఉందని, అది క్రమంగా మెడ నుంచి కిందికి వెళ్లి ఎద భాగాన్ని ఆక్రమించిందని తెలిసింది. ఆమె కుడివైపు ఊపిరితిత్తులు, గుండె, ప్రధాన రక్తనాళం.. ఇవన్నీ ఆక్రమిస్తూ రెట్రోస్టెర్నల్ గాయిటర్‌గా రూపొందింది. పెద్ద శస్త్రచికిత్స చేయాలని చెప్పాం. దాదాపు 15 సెంటీమీటర్ల పొడవున్న కణితి.. కుడివైపు పై ఊపిరితిత్తిని, గుండెను, ఒక ప్రధాన నరాన్ని బాగా నొక్కేస్తోంది. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, నైపుణ్యం తో ఆ కణితిని జాగ్రత్తగా తొలగించాం. దాంతో ఆమెకు రక్తప్రసరణ మొత్తం సాధారణ స్థితికి చేరుకుంది.శస్త్రచికిత్స అనంతరం ఆమె కోలుకుంటుండడంతో వారం రోజుల తర్వాత డిశ్చార్జి చేశాం” అని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో ఇంకా ఎండోక్రైన్ సర్జన్ డాక్టర్ రమ్య వలివేరు, గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ నిసర్గ, డాక్టర్ వినీత్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ వెంకటేశ్ బొల్లినేని తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో.....

# ఘనంగా రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జి రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో బీజేపీ పార్టీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి రవి కుమార్ యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రవి కుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక స్పష్టమైన దిశా నిర్దేశకులు ఎదుగుతున్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.అలాగే పలువురు నేతలు కూడా రవి కుమార్ యాదవ్ నాయకత్వ లక్షణాలను కొనియాడుతూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.రవి కుమార్ యాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరె న్నో జరుపుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరుకున్నారు.ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# 20న సెంట్రల్ లేబర్ ఆఫీసు ముందు ధర్నా



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ జాతీయ కార్మిక సంఘాల తెలంగాణ శాఖల సమావేశం ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం, హిమాయత్‌నగర్‌లో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, టియుసిఐ నాయకులు పాల్గొన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులు, యుద్ధవాతావరణం దృష్ట్యా కార్మిక సంఘాలు 20 న తలపెట్టిన దేశవ్యాపిత సమ్మెను వచ్చే జుల్కై 9కి వాయిదా వేశామన్నారు. రాష్ట్ర రాజధానుల్లో, జిల్లా కేంద్రాలలో ధర్నాలు/ నిరసనలు/ ర్యాలీలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపుపై చర్చించిన కార్మిక సంఘాలు ఈనెల 20 న రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్దరించాలని సెంట్రల్ లేబర్ ఆఫీసు, విద్యానగర్ వద్ద ధర్నా నిర్వహించి లేబర్ అధికారులకు మెమోరాండం సమర్పించాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, రాష్ట్ర నాయకులు టి.నర్సింహ్మారెడ్డి, బి.వెంకటరాజం, బిహెచ్ఇఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కుమార స్వామి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మలి పాల్గొన్నారు.

# సీడీ ఆవిష్కరణ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వేములవాడ మదన్ మోహన్ కార్యాలయంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆరాధన సందర్భంగా ప్రముఖ జానపద గాయకులు, రచయిత బి.విద్యానందాచారి ఆరాధన ప్రత్యేక గీతాన్ని రాసిరిలీజ్ చేయడం జరిగింది. ఈ పాటను వీటీవీ మ్యూజిక్ అనే యూట్యూబ్ చానెల్ లో రిలీజ్ చేయడం జరిగింది.ఇంత క్లారిటీగా ఆరాధనా గీతం ఇదే మొదటి పాట కావడం అభినందించాల్సిన విషయం. ఈ పాట ప్రతిఒక్కరు వినదగిన పాట.అని వేములవాడ అన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. వేములవాడ మదన్మోహన్ గారు,ఉపాధ్యక్షుడు రాళ్ల బండి విష్ణు పుల్లోజి అశోక్ చారి గారు, శ్రీనివాస్ చారి , అందిపురం శ్రీధర్ , రాళ్ళబండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం దక్కించుకున్న కరాటే మాస్టర్ డాక్టర్ రాము



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురంలోని అగ్రికల్చర్ కాలనీ వాసులు డాక్టర్ రాము వరుసగా 108 కార్లను తన చేతిపై ఎక్కించుకొని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో కాలనీ వాసులు వారిని సత్కరించి సంబరాలు నిర్వహించారు. శనివారం కాలనీ పర్యటనకు వచ్చిన తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండు దశాబ్దాలుగా కరాటే విద్యలో కోచింగ్ ఇస్తూ , నేడు అరుదైన వండర్ బుక్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకున్న కరాటే మాస్టర్ డాక్టర్ రామును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే లో శిక్షణ శారీర దారుఢ్యం తో పాటు ఆత్మ రక్షణకు దోహదపడుతుందని, శిక్షణ తరగతులు నిర్వహిస్తూ జీవితంలో మరిన్ని రికార్డులను సొంతం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి, నాయకులు దే రింగుల కృష్ణ , ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జలమండలి, పెన్షన్స్ విభాగాల అధికారులతో అత్యవసర సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని మల్కా జిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. శనివారం మల్కా జిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాల యంలో డిప్యూటీ కమిషనర్ రాజు, డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ..డ్రైనేజీ, నాలా మురుగు శుద్ధి చేయా లని కోరారు. అదే విధంగా పెన్షన్స్ రాక అనేక మంది ఇబ్బంది పడుతున్నారని, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాల ని కోరారు. డ్రైనేజ్ లీకేజీ వల్ల వచ్చే మురుగు సమస్యలు, జిహెచ్ఎంసి వాళ్ళ మీద వేసి, వాటర్ వర్క్స్ వారు నిమ్మకు నీరేత్తినట్లు ఉంటున్నారని అధికారులు సమాధానమిచ్చారు.

# ధరణి వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం. అని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కొండాపూర్ మండల కేంద్రం లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ పై రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిధి గా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ శెట్కార్, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , టీ జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎంఎ ఫహీం లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు..ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ సమస్యలు వస్తే



దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు.రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.

మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు.ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు.భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు.భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు.

ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు.

రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు.పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి





అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు.అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు.రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు.ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు..ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు.

ఇప్పటివరకు ప్రభుత్వం తరపున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు.ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు.ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు.పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు..మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ అంటేనే భూ పోరాటాల చరిత్ర అని,దున్నేవాడిదే భూమి అనే పదాన్ని చాలా సంవత్సరాలుగా వింటూనే ఉన్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన చట్టాన్ని తీసుకొచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసిందన్నారు.

గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు.ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.ఈ కార్యక్రమం లో సంభందిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు ,ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల రక్షణ కోసమే భూభారతి చట్టం







కొండాపూర్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు భూ సమస్యలు లేకుండా చేసి రైతులకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తుందని రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొండాపూర్ లో నిర్వహించిన భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సమీక్ష సమావేశానికి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహా, హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వం పేదవాడి ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణి చట్టాన్ని ఎలక్షన్ క్యాంపెన్లో రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగాళాఖాతంలో కలుపుతామని పేద రైతులకు ప్రజల ఆకాంక్ష మేరకు భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు రాష్ట్రంలో ఏ ఒక్క పేద రైతు కూడా అన్యాయం జరగకుండా ఉండేందుకు భూభారత్ చట్టాన్ని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి మేధావులు ప్రజల ఆశలకు అనుగుణంగానే రూపొందించామన్నారు ఆనాడు దొరవారికి అర్ధరాత్రిలో వచ్చిన ఆలోచన మేరకే ధరణి చట్టాన్ని తీసుకువచ్చి వేలకోట్ల భూ కుంభకోణం చేసిన ఘనత కేసిఆర్ కుటుంబాన్నిదేనన్నారు మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోకుండా ప్రజల ఆకాంక్షల కోరికల మేరకే భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశామన్నారు జూన్ రెండున విఆర్ఓ వీఆర్ఏలను మళ్లీ తీసుకుంటామన్నారు భూ రిజిస్ట్రేషన్ తో పాటు భూ సర్వే మ్యాప్ ను కూడా పాస్ బుక్ లో వచ్చే విధంగా ఏర్పాటు చేశామని త్వరలో సర్వేలను నియమిస్తామని తెలిపారు రాష్ట్రంలో ఆర్థికంగా లేకపోయినా ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.మంత్రి దామోదర రాజనరసింహా మాట్లాడుతూ పేదల కళ నేరవేర్చాడానికి భూ భారతిని ప్రభుత్వం తెచ్చిందని, భూ భారతితో చాలా సమస్యలు పరిష్కరమవుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజ నరసింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ వల్లూరి క్రాంతి , ఎంపీ సురేష్ సెట్కర్ , నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ,టీజి ఐ ఐ సి ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , అడినల్ కలెక్టర్ మాధురి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహేం, తహసిల్దార్ అశోక్, ఉప తహసిల్దార్ హేమంత్, ఆర్ ఐ రాజు, ఎంపీడీవో శ్రీనివాస్ మండల్ నాయకులు ఆత్మకమిటీ ఛైర్మెన్ వై.ప్రభు, సిడిసి ఛైర్మెన్ గడీల రాంరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గౌరిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్, ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.